తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 29 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## విద్యార్థులు సమయానికి విలువనిచ్చి చదివితే

# అన్ని రంగాల్లో రాణిస్తారు

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్తా మెయిన్ పేజీలో

## స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో

# సత్తా చాటాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి
- మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరుతో రైతులను నిండా నట్టేట ముంచిందని రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడితే వారికి యూరియా ఇవ్వలేక రైతులను అవహేళన చేసిందని మేము కేంద్రానికి లేఖ రాశామని గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. పంట నష్ట పరిహారం లేదు, ఎరువులు విత్తనాలు మిగతా 2లో



వార్తా మెయిన్ పేజీలో

# ఎన్నికల విధుల్లో నిబద్ధత అత్యంత కీలకం

కలెక్టర్ హనుమంతరావు




వార్తా మెయిన్ పేజీలో

## జాతీయస్థాయిలో క్రీడలు నిర్వహించడం

# అభినందనీయం

క్రీడాకారులు గెలుపు ,ఓటమి లను సమానంగా తీసుకోవాలి..

విజేతలకు బహుమతుల పంపిణీలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి..

## నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేటట్లు చూడాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వార్తా మెయిన్ పేజీలో

# పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

- చింతకాని మండలంలో మొదలైన గ్రామపంచాయతి ఎన్నికల హడావిడి
- అభ్యర్థుల ఊహలు - ప్రతిఊహలతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది




**చింతకాని , నవంబర్ 28 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిదిలోని గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది. పంచాయతి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు నుంచే అభ్యర్థుల పరంపర, గుప్త సమావేశాలు, వర్గాల మధ్య జోరుగా జరిగే చర్చలు గ్రామీణ రాజకీయాలను ఆసక్తికర మలుపులకు తీసుకెళ్తున్నాయి. ఎవరు పోటీ చేస్తారు? ఎవరు ఎవరితో జట్టు కడతారు? ఎవరికి ఏ వర్గం మద్దతు లభిస్తుంది? అనే ప్రశ్నల చుట్టూ ప్రతి ఇంట్లోనూ చర్చలు సాగుతున్నాయి.

**గ్రామాల్లో పాత విభేదాలు కొత్త రాజకీయాలకు మార్గం:**
కొన్ని గ్రామాల్లో పాత కుల, కుటుంబ విభేదాలు మళ్లీ ఎన్నికల సమయంలో తలెత్తాయి. ఒక వర్గం ఎవరినైనా సమర్థిస్తే, మరో వర్గం వెంటనే ప్రత్యామ్నాయ అభ్యర్థిని రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తోంది. "వాళ్లది కాకుండా మనదే గెలవాలి" అన్న భావంతో కొంతమంది యువకులు తమ శక్తివంతమైన అభ్యర్థులను నిలబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మిగతా 2లో



# పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

కుటుంబ పెద్దలు మాత్రం శాంతియుతంగా ఎవరు పోటీ చేస్తే గ్రామానికి అభివృద్ధి వస్తుంది? అన్నదానిపై చర్చలు మొదలుపెట్టారు.

**రహస్య సమావేశాలు - చివరి నిమిషం వరకు**

**అనిశ్చితి:**
గ్రామాల్లో రాత్రివేళ హైవే లాడ్జులు, బావుటా కేంద్రాలు, ఇళ్లుఅన్ని రాజకీయ చర్చల వేదికలుగా మారాయి. బయటకు ఏమీ చెప్పకపోయినా, లోపల జరిగే వ్యూహాలతో అభ్యర్థుల గురించిన ఊహాగానాలకు అంతం లేదు. అభ్యర్థుల ఎంపికలో చివరి నిమిషం వరకు మార్పులు వచ్చే అవకాశం ఉండటంతో, గ్రామంలో దాదాపు ప్రతి కుటుంబం అభ్యర్థి ఎంపికపై అప్రమత్తంగానే ఉంది.

**ఒక్కో వర్గం తమ లెక్కలు వేసుకుంటోంది:**
కొన్ని గ్రామాల్లో యువత ఆధిపత్యం పెరిగింది. సోషల్ మీడియా గ్రూపుల్లో చర్చలు, పోల్స్, ప్రచార పోస్టర్లు ఇవన్నీ అలజడి రేపుతున్నాయి.మరోవైపు వృద్ధ ఓటర్లు మాత్రం వేరే లెక్కలు వేసుకుంటున్నారు"ఎవరు మాట్లాడితే వింటారు?" "ఎవరు నిజంగా సమస్యలు పరిష్కరిస్తారు?""ఎవరి మీద ఆశ పెట్టుకోవచ్చు?"
అన్న ప్రశ్నలతో అభ్యర్థులకు సైలెంట్‌గా మార్కులు వేస్తున్నారు.

**అభ్యర్థుల ప్రచారం మొదలైంది:**
నోటిఫికేషన్ రాకముందే నుండే అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు.చేసిన పనులుపాత ట్యాంక్ మరమ్మత్తు, స్ట్రీట్లైట్లు, ఇళ్ల పట్టాలు, తాగునీటి పైపులు – ఇవన్నీ ఒక్కో అభ్యర్థి వర్గం గొప్పగా ప్రచారం చేస్తోంది.

**చేయబోయే వాగ్దానాలు: రహదారులు**
డ్రైనేజీ,ఇంటింటికీ నీరు, వృద్ధపింఛన్లలో సహాయం
పేదలకు ఇళ్లు, అని పెద్ద లిస్టే చూపిస్తున్నారు.
**ప్రజలు మాత్రం హామీల కన్నా పనులకే ప్రాధాన్యం:**
**చివరగా ఓటర్లు మాత్రం ఇలా అంటున్నారు:**
"ఎన్ని హామీలు ఇచ్చినా పనులే ముఖ్యం. గత ఎన్నికల్లో చెప్పి చేయనివారిని ఈసారి నమ్మం."ప్రజల ఈ దృక్పథమే అభ్యర్థులను ఎక్కువ లీవిగా కాకుండా ఆలోచనతో ముందుకు సాగేటట్లు చేస్తోంది.

**ఎన్నికల ముందు సైలెంట్ పోలింగ్:**
గ్రామాల్లో ఇప్పుడు సైలెంట్ పోలింగ్ నడుస్తోంది. ఎవరి అంచనా ఎవరి ఓట్లను లాగుతుంది? ఎవరి వర్గం ఎంత బలంగా ఉంది? అన్న దానిపై గుప్త లెక్కలు వేసుకుంటూ పంచాయతీ రాజకీయాలు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.
మొత్తం మీద గ్రామపంచాయతి ఎన్నికలు జరగకముందే గ్రామాల్లో రాజకీయాలు ఉప్పొంగుతున్నాయి. అభ్యర్థుల ఊహలు – ప్రతిఊహలు, వర్గాల సమీకరణలు, రహస్య చర్చలు, యువత ఆగ్రహం, పెద్దల ప్రశాంతతు ఇవి అన్నీ కలగలిపి ప్రతి గ్రామాన్ని రాజకీయంగా ఉత్కంఠభరిత వేదికగా మార్చేశాయి.ఈ అల్లకల్లోలంలో నిజంగా ప్రజల మద్దతు ఎవరికుంటుందో, ఓటు పెట్టే రోజు మాత్రమే చెప్పగలదు.

## హెల్పర్ బోర్డును నిర్వీర్యం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు

**హుజూర్ నగర్, నవంబర్ 28 (జనంసాక్షి):**



కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా హెల్పర్ బోర్డు సాధించుకోగా దాన్ని నిర్వీర్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూడటం సరైనది కాదని టి ఎన్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. ఈ ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్థానిక ఎన్నికలపై ఉంటదని కావున తక్షణమే జీవో నెంబర్ 12 సవరించాలని శీతల రోషపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్ నగర్ నుంచి చలో కలెక్టరేట్ ప్రోగ్రామ్ కు బయలుదేరి నిర్మాణ కార్మికులను (ఐక్య కార్మిక సంఘాలు పిలుపు సందర్భంగా) ఉద్దేశించి శీతల రోషపతి మాట్లాడుతూ హెల్పర్ బోర్డు ద్వారా లక్షలాదిమంది లబ్ధి పొందుతున్నారని, సహజ మరణానికి రెండు లక్షల నుంచి 5 లక్షల పెంచాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని హెల్పర్ బోర్డ్స్ లో సభ్యుల పిల్లలు మ్యారేజ్ కి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరిగే ప్రోగ్రామ్ విజయవంతం చేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. పట్టణ పరిధిలోని పరికల రామస్వామిగుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లని అర్హులైన కార్మికులకు పంచాలని, ఇంకా నాన్చటం మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, లక్ష్మి, రాము, పద్మ, అజార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన ఈడి

**దేవరకొండ, నవంబర్ 28(జనం సాక్షి)**
దేవరకొండ ఆర్టీసీ డిపోను హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపోను, స్థానికంగా ఉన్న రెండు బస్ స్టేషన్లను, కొండమల్లేపల్లి బస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలో ఉద్యోగులను కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మెరుగైన ఉత్తమ సేవలను అందిస్తూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని పలు సూచనలు చేశారు. ఉద్యోగులు సమిష్టి కృషితో డిపోను ముందంజలో ఉంచాలని అన్నారు. బస్ స్టేషన్లను, డిపోను పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కార్మికుల సంక్షేమం కోసం ఆర్టీసీ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగులు కార్మికులు ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పని చేస్తూ డిపోను రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్ రెడ్డి, దేవరకొండ డిపో ఇన్చార్జి మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నిక నన్ను కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి..

**- డిసిసి ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ.**



**సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 28. ( జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాక్కిడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సమావేశము ఏర్పాటు చేయని మైనది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల గెలిపిదేయండి పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించి గెలిపించాలని కోరనైనది. సమిష్టి నిర్ణయాలతో పార్టీ గెలిచేయంగా ప్రతి కార్యకర్త కృషిచేసి గెలిపించాలని కోరనైనది. ప్రభుత్వ పథకాలైన ఆరోగ్యారంటీలను ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్ సన్నబియ్యం మహాలక్ష్మి పథకం మహాలక్ష్మి పథకం రైతు రుణమాఫీ లాంటి పథకాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, మండల మాజీ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్, మండల నాయకులు నాయకులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్ బాబు, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ,, మైనార్టీ నాయకుడు ఎండి రైమ్ షరీఫ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్లు యాదయ్య, భూపని బలరాం, ఎండి ముస్తఫా ఖాన్, చిలుకూరి శ్రీనివాసులు, దొమ్మరపోయిన రవికుమార్, అందే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మనవడి ఆచూకీ తెలపాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన వృద్ధ దంపతులు

**ఆస్తికోసం మనవడి భార్య చేస్తున్న దౌర్జన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి**





మిర్యాలగూడ, నవంబర్ 28(జనం సాక్షి )
గత రెండు నెలల నుండి కనిపించకుండా పోయిన తన మనవడి ఆచూకీని తెలిపి మనవడి భార్య ఆస్తి కోసం తమపై చేస్తున్న దౌర్జన్యం పై తగు చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ బంగారుగడ్డ కు చెందిన భాస్కర సోమయ్య అనసూయ దంపతులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు శుక్రవారం వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరులతో వృద్ధ దంపతులు మాట్లాడుతూ మనవడు అయిన భాస్కర సాయి దీప్ గత రెండు నెలల క్రితం కనిపించకుండా పోవడంతో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తన మనవడు 5 ఏళ్ల క్రితం హైదరాబాదుకు చెందిన పల్లవి అలియాస్ సౌందర్య ప్రేమ వివాహం చేసుకొని తమ నుండి దూరంగా ఉంటున్నారన్నారు. అతని ప్రేమ వివాహం ఈమధ్య కాలంలోనే తమకు తెలిసిందని అంతకుముందు మనవడితో మాకు ఎలాంటి సంబంధాలు లేవన్నారు. కాగా తమ మనవడు కనిపించకపోవడంతో ఆందోళన చెందుతున్న సమయంలో అతని భార్య అని చెప్పుకుంటూ పల్లవి అలియాస్ సౌందర్య తమ ఇంటి పైకి వచ్చి ఆస్తిలో వాటా కావాలని ఈ ఇల్లు మాది అని మీరు వెళ్లిపోవాలని మాపై దౌర్జన్యానికి పాల్పడడం తమను విస్మయానికి గురిచేసిందన్నారు. కొంతమంది మహిళా సంఘాల వారితో కుల సంఘాల వారితో కలిసి వచ్చి తమను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల వయసున్న తమపై దౌర్జన్యం చేస్తున్న పల్లవి పై చర్య తీసుకోవడంతో పాటు తమ మనవడి ఆచూకీ తెలుసుకోవాలని పోలీసులతోపాటుగా సబ్ కలెక్టర్ ను కలిసి వినతి చేసినట్లుగా తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులని గెలిపించాలి..

### హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్. ఒంటెద్దు నరసింహారెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
త్వరలో జనగనున్న సర్పంచ్ ఎన్నికల్లో నేరేడుచర్ల మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని అత్యంత మెజారిటీతో గెలిపించాలని, ప్రతి ఒక్కరూ మన అభ్యర్థికి సహకరించి వారి గెలుపుకి కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, అధ్యక్షతన, మండలంలో , పెంచికల్ దిన్న గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నేరేడుచర్ల మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.ఈ గెలుపుతో ప్రభుత్వానికి చావుదెబ్బ తగులుతుందని,ఇకపై అన్ని ఎన్నికల్లోను గెలుపు మనదే,ఆపై తెలంగాణ కూడా మనదే అని ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.సూర్యాపేటలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జెడ్పీటీసీ నారాయణ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యళ్లబోయిన లింగయ్య యాదవ్ ,చిల్లేపల్లి మాజీ పిఏసిఎస్ ఛైర్మెన్ అనంతు శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు,అన్ని మండల కమిటీ అధ్యక్ష కార్యదరులు,సోషల్ మీడియా సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై..

## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ పసుపులేటి మధు



**గుర్రంపోడు: నవంబర్ 28 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల పోచంపల్లి , కొప్పోల్ గ్రామాలలో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రత లకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శపోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్ఐ మధు హెచ్చరించారు.

## కల్లుగీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

### జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇస్తామని ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి.రమణ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు.కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ ను 2వేల నుండి నాలుగు వేల రూపాయలకు, ఎక్స్ గ్రేషియా ను కూడా 10 లక్షలకు పెంచలేదన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

### మారేపల్లి మల్లారెడ్డి

### కొమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి



రామన్నపేట,నవంబర్ 28 (జనంసాక్షి): ఈ ఎన్నికల్లో తనను ఆదరిస్తే కొమ్మాయిగూడం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు పేదల ఇంటింటికి చేరే విధంగా కృషి చేస్తానని, డ్రైనేజీ వాటర్ సమస్య లేకుండా పరిష్కరిస్తానని తెలిపారు.పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నానని గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

## భవిష్యత్ అంతా సైన్స్ దే

### ఘనంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జెవివి జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందే సత్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి భవిష్యత్ అంతా సైన్స్ దే అని అన్నారు.ఈనాటి విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.శాస్త్రీయ విజ్ఞానాన్ని వారి నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. క్రమశిక్షణగా మెలిగి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన నాలుగు విభాగాల విద్యార్థులకు మెమోంటోలతో పాటు పుస్తక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రవణ్ కుమార్, రాంబాబు, సూర్యనారాయణలు అతిథులుగా విచ్చేసి విద్యార్థులలో శాస్త్రీయ స్ఫూర్తిని నింపిన ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ జీవి.విద్యాసాగర్, జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గౌరవాధ్యక్షులు డిఎన్.స్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యాదయ్య, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, దయానంద్, జెవివి నాయకులు సురేష్, క్రాంతి కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్, చంద్రబాబు, సైదయ్య గౌడ్, రమణారెడ్డి, జెవివి నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్ నవంబర్ 28(జనంసాక్షి):** స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటేల నాయకులు మరింతగా కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు.పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నేడు (శనివారం )జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రైతు కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, బాతరాజు యాదగిరి, తాళ్ల యాదగిరి, సుర్వి మల్లేష్ గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, పరిణి శ్రీధర్ రెడ్డి, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, తూర్పునూరి మల్లేశం గౌడ్, సమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డి, దొడ్డి మల్లేష్, రమేష్ బాబు, లింగస్వామి, అంజయ్య, శివ రాకేష్ ,నరేష్ ,లింగస్వామి శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంతాపం

**లిపెన్ పహాడ్ నవంబర్ 28 (జనం సాక్షి) :**
మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన యువకుడు పిన్నని అనిల్ కుమార్ గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ శివార్ లో రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ టిపీసీసీ కార్యదర్శి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో అనిల్ కుమార్ మృతి చెందడం కుటుంబానికి తీరనిలోటని,వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనిల్ మృతితో భార్య పుష్పలత, కూతురు బృందా కృతి, తల్లిదండ్రులు పిన్నని కృష్ణయ్య రాజేశ్వరి,తమ్ముడు అరుణ్ భార్య ప్రజ్ఞ,కుమారుడు శ్రీన్స్, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, శోక సంద్రంలో మునిగిపోయారు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు,మాజీ పిఏసి యస్ చైర్మన్ మల్లెపల్లి కరుణాకర్,మాజీ సర్పంచులు తురక భద్రయ్య,బిట్టు నాగేశ్వరరావు,ధరావత్ బిక్షం, గుగ్గిళ్ల సోమయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెద్దపోలు వెంకటేశ్వర్లు,పిన్నని సందీప్, చింతమళ్ల నవీన్, మల్లెపల్లి లక్ష్మీనరసయ్య, ధరావత్ రవీందర్ నాయక్, పెద్దపోలు సునీల్ గౌడ్,బిట్టు భాస్కర్, బిట్టు వీరయ్య,పిన్నని జనార్ధన్,శోభన్ బాబు, మల్లెపల్లి వీరభద్రం,సంధ్యాల సతీష్ కుమార్,తదితరులు ఉన్నారు...



## హోంగార్డు కుటుంబానికి సహోద్యోగులు చేయుత



**రామన్నపేట, నవంబర్ 28 (జనంసాక్షి):**
రామన్నపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ గత నెలలో లారీ కంటైనర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ఢీకొట్టడంతో హోంగార్డు కూరెళ్ళ ఉపేంద్ర చారి మృతి చెందారు. అట్టి విషయమై చౌటుప్పల్ డివిజన్ పరిదిలో పని చేసే సహోద్యోగులు అందరు కలిసి తమకు తోచిన ఆర్థిక సహాయం రూ.1,47,000 లను పోస్టు ఆఫీసు రామన్నపేట నందు తన కూతురు అద్య శ్రీ పేరుమీద ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. పాస్ బుక్ ను రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉపేందర్ భార్య అయిన కూరెళ్ళ శోభ కు శుక్రవారం అందజేశారు. భవిష్యతు లో కూడా ఎలాంటి సహాయం కావాలన్నా ఉపేందర్ కుటుంబానికి ఆదుకుంటామని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది మల్లికార్జున్, రాంబాబు,వెంకటేశ్వర్లు, స్వామి, రమణ, హనుమంత రావు, రవి, నరసింహ, నాగరాజు, కవిత, ఉపేందర్ కుటుంబ సభ్యులు ఉన్నారు.



# భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
భగవద్గీత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు, భగవద్గీత ప్రతిభా పరీక్ష పోటీలను నిర్వహించారు. భగవద్గీత మందిరంలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన పది భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఒకటి నుండి ఆరవ అధ్యాయాలపై ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. వందలాదిమందిగా విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక, ఆధ్యాత్మిక, మానవత విలువలు పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్సీహెచ్.వేణుగోపాలా చార్యులు, కో కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, దశరథ, మొరిశెట్టి రామ్మూర్తి, గుండా రమేష్, కందగట్ల రామకృష్ణ, దంతాల నాగరాజు,గుండా శ్రీనివాస్ ,కృష్ణయ్య, ప్రశాంతి, నీరజ, ప్రమీల, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి సేవలు మారుమూల గ్రామాలకు చేరాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వికాస తరంగిణి సర్వసభ్య సమావేశం, శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భవానీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ వికాస తరంగిణి సేవలు విస్తృత పరచాలని అన్నారు. గ్రామ గ్రామాలకు చేరాలని,మారుమూల ప్రాంతాలలో ఉండే సామాన్యులకు సైతం సేవలు అందించాలని చెప్పారు.చిన్నచిన్న గ్రామాలలో ఉండే మందిరాలను సందర్శించాలని, అక్కడ పూజలు చేసుకునే సామాన్య భక్తులకు సైతం తోడ్పాటు అందించాలని అన్నారు. ఇది ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ కార్యక్రమ రూపంలో ఆయా గ్రామాలలో ఉండే మందిర నిర్వాహకులను, భజన బృందాలు, కోలాట బృందాలను కలిసి వారి వివరాలు సేకరించి మన వికాస తరంగిణి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సుమారు 150 గ్రామాలలో 150 బృందాలను కలవాలని కార్యక్రమం రూపొందించాలని కార్యకర్తలకు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి జ్యోతి రెడ్డి, వికాస తరంగిణి జిల్లా బాధ్యులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సూర్యాపేట శాఖ బాధ్యులు బజ్జూరి కృష్ణయ్య, వికాస తరంగిణి కార్యకర్తలు, నల్లగొండ వికాస తరంగిణి బాధ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడుదాం

## స్థానిక సంస్థల్లో విజయబాట ఎగిరేద్దాం

**భువనగిరి, నవంబర్ 28 (జనంసాక్షి)**
మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమాము నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా బీసీ జాక్ నేతలు మాటూరి అశోక్, కొత్త బాలరాజు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్నప్పటికీ రాజ్యాంగం ప్రకారం బీసీలను రాజకీయ పార్టీలు వారి జెండాలను మోసే కార్యకర్తలుగా నే వాడుకుంటున్నారు తప్ప స్థానిక సంస్థల లో గానీ చట్టసభల్లో గాని రాజ్యాధికార దిశగా ఎదగ కుండా అన్ని రాజకీయ పార్టీల అగ్రవర్ణాల ల నేతలు అడ్డుపడుతున్నారని ఇకనైనా ఈ సమాజం మార్పును కోరుకుంటే బాగుంటుందని వాళ్ళిచ్చే తాయిలాలకు ఆశపడకుండా గ్రామాల్లో ప్రజలందరూ కూడా సంఘటితంగా నిలబడి అగ్రవర్ణాలను ఓడించినప్పుడే మనకు సరైన న్యాయం జరుగుతుందని ఇకనైనా ప్రజలు మేల్కొని నూటికి 90 శాతం ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ లు కలిసికట్టుగా ఎన్నికల్లో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ మన బలాన్ని, బలగాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఊరు,వాడ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు డాక్టర్ మెరుగు మదన్ మోహన్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, రత్నపురం బలరాం, మాయ దశరథ, చిన్నగారి బలరాం, కే సత్యనారాయణ, కొల్లోజ్ సతీష్, కోటి మొదలగు వారు పాల్గొని ఘనమైన నివాళులర్పించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించిన తంగేళపల్లి రవి కుమార్

**భువనగిరి, నవంబర్ 28(జనంసాక్షి)**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలోభావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతి రావు పూలేవర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.అలాగేటీపీసీసీ మెంబర్ మాజీ ఉమ్మడి నల్గొండ ప్లానింగ్ కమిటీ మెంబర్ మాట్లాడుతూమహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, తత్వవేత్త మరియు కార్యకర్త. ఆయన తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి మహిళా విద్య మరియు అంటరానితనాన్ని నిర్మూలించే దిశగా చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. పూలే కుల వ్యవస్థకు, సమాజంలో నెలకొన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారు. అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం ఆయన గళమెత్తారు.మహిళా విద్యకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. 1848లో పూణేలో బాలికల కోసం భారతదేశపు మొట్టమొదటి పాఠశాలల్లో ఒకదాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భట్టు రామచంద్రయ్య,ఓబీసీ సెల్ అధ్యక్షుడు బెండ శ్రీకాంత్, నజిమసలాఉద్దీన్, బాబు,వస్తుపుల తాహేర్, సాయి కిరణ్,శేఖర్, కమ్మ వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.





# దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

## గిర్కటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్ నవంబర్ 28 (జనంసాక్షి)**
నేడు జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ కోరారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రైతు కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, బాతరాజు యాదగిరి, తాళ్ల యాదగిరి, సురివి మల్లేష్ గౌడ్, సుర్ కంటి శంకర్ రెడ్డి, పరిణి శ్రీధర్ రెడ్డి, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, తూర్పునూరి మల్లేశం గౌడ్, సమ్మిరెడ్డి జనార్ధన్ రెడ్డి, దొడ్డి మల్లేష్, రమేష్ బాబు, లింగస్వామి, అంజయ్య, శివ రాకేష్ ,నరేష్ ,లింగస్వామి శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ యు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్




**సూర్యాపేట (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన పిడిఎస్ యు 23వ మహాసభలో సంఘ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు అందించాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సంఘ జిల్లా నూతన అధ్యక్షులుగా పుల్లూరి సింహాద్రి, కార్యదర్శిగా పిడమర్తి భరత్, ఉపాధ్యక్షులు పులి రాఖీ, సహాయ కార్యదర్శి బోర లెనిన్, కోశాధికారి భార్గవ్, సభ్యులుగా ప్రవీణ్ , గోపి, వీరబాబు, విష్ణు, సాయిచరణ్, సిద్ధార్థ, మణి, ధనుష్, చరణ్ ను ఎన్నుకున్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## సీఐ ఎన్.వెంకటేశ్వర్లు



**రామన్నపేట, నవంబర్ 28 (జనంసాక్షి):**
వాహనదారులు నిబంధనలు తప్పకుండా పాటించాలని వాటిని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సీఐ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ప్రయాణాలు చేసేటప్పుడు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఏఎస్ ఐ సైదులు , ప్రవీణ్, రాంబాబు, నాగరాజు, అన్వర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల( జనంసాక్షి ) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన మహిళలకు విద్య అందించకపోతే దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని భావించిన పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు ముందుగా విద్యను అందించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది అట్టడుగు వర్గాల్లోని ఆడపిల్లలకు చదువు చెప్పేందుకు ముందుకు వచ్చిన మహనీయుడని అలాంటి మహనీయుని పట్ల ఆనాటి చాందసవాదులు అత్యంత దుర్మార్గంగా నడి వీధిలో అవమాన పరిచినా దేనికి వెరవకుండా తన జీవితాన్ని విద్యాభివృద్ధికి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన ధీరుడు అని ఆయన కొనియాడారు. పూలే సామాజిక తత్వవేత్త అని,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అని నిత్యం స్పూర్తి ప్రదాత అని సమాజంలో కులపరమైన వివక్షతకు అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు అని సామాజిక అసమానతల మీద అలుపెరిగిన పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యా భివృద్ధికై కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య,బీసీ జేఏసీ నాయకులు గుర్రం మార్కండేయ, పిల్లలమర్రి పుల్లారావు, బుడిగే చంద్రయ్య, కాపర్తి శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ,మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, చిట్టిపోలు శ్రీను, ఎర్రమాద చంద్రమౌళి ,కొండ బాలకృష్ణ, శ్రీనివాసచారి,నామ రవి, సట్టు వీరయ్య,చింతకుంట్ల సైదులు, పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు సామాజిక భద్రత కల్పించాలి

### ○రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య




**హుజూర్ నగర్, నవంబర్ 28 (జనంసాక్షి):** పట్టణంలోని సుందరయ్య నగర్ లోని ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా రజక వృత్తిదారుల సంఘం జనరల్ బాడీ సమావేశం కోరుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడచిన కూడా రజక వృత్తిదారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తీవ్ర వెనుక బాటు ఎదుర్కొంటురని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికలలో అత్యంత వెనుకబడిన సేవా వృత్తిదారులకు ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డ్ మెంబర్ గా అన్ని పార్టీలు స్థానాలను కేటాయించాలని ఆయన కోరారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ ఆమోదాన్ని తెలిపి చిత్తశుద్ధిని ప్రదర్శింపజేయాలని, రిజర్వేషన్లకు అడ్డుగా బిజెపి ఉండకూడదన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రజకుల పైన కుల వివక్షత దాడులు, దౌర్జన్యాలు సాగుతున్నాయని వాటి నుండి రక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో వృత్తిదారులకు 10 లక్షల వరకు రుణాలు ఇచ్చి ఆదుకుంటామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని మోదరన్ దోబిగాట్లు 102 జీ.వో వృతి కాంట్రాక్టును రజక వృత్తిదారులకే ఇచ్చే విధంగా వచ్చిన జీవో ని అమలు చేయాలని కోరారు. రజక ఫెడరేషన్ కు పాలకవర్గాని నియమించి ఉచిత విద్యుత్ పథకం నిధులు కేటాయించి వృత్తిదారుల సంక్షేమాన్ని కాపాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా సీనియర్ నాయకులు నాగార పాండు పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత, సంఘటిత కార్మికుల లాగా రజక వృత్తిదారులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు, పోసన బోయిన హుస్సేన్, దుగ్గి బ్రహ్మం, ఇందిరాల మురళి, గోపి, నరసింహ, అంజి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా కన్వినింగ్ కమిటీ జిల్లా కన్వీనర్ గా కోరుట్ల శ్రీనివాస్, కో -కన్వీనర్లుగా ఇందిరాల నరసయ్య, రాచకొండ హుస్సేన్, వడ్లన్నపు శీను, మునుకు వీరస్వామి, అల్వాల ఉపేందర్ ఎన్నికయ్యారు.

# ఎంకేఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించిన అకాడమిక్ ఆడిట్ టీమ్



**దేవరకొండ, నవంబర్ 28 (జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) లో కమిషనర్ ఆఫ్ కాలేజ్ హైయర్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం అకాడమిక్ ఆడిట్ టీమ్ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్, ఉమెన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)-నల్గొండ) కె.శ్రీనివాసరాజు,సీనియర్ బయోటెక్నాలజీ అధ్యాపకులు నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల-నల్గొండ బి.నాగరాజు కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మంచి భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా ఆవశ్యకత గురించి సూచనలు అందించారు. కళాశాలలోని అన్ని విభాగాలలోని అకాడమిక్ రికార్డులను తనిఖీలు నిర్వహించి, అన్ని విభాగాల వారు చాలా చక్కగా రికార్డులను నిర్వహిస్తున్నారని ఇంకా మెరుగైన రికార్డుల నిర్వహణ కొరకు తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు, డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ కె.రేణుక, తదితర అధ్యాపకులు, సీనియర్ అసిస్టెంట్ పి.క్రాంతి కుమారి, రికార్డ్ అసిస్టెంట్ సూదిని వెంకటరెడ్డి (నాన్ టీచింగ్ జిల్లా అధ్యక్షులు) తదితర అధ్యాపకేతరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న దీక్షా దివాస్ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, నవంబర్ 28(జనంసాక్షి)** ఈ నెల 29న నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి,మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివాస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు.గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలం అని ఆయన అన్నారు.

# ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం - దీక్ష దివస్

### ○తెలంగాణ ఆవిర్భావానికి స్పూర్తి మూలం - కేసీఆర్ దీక్ష దివస్
### ○తెలంగాణ బిల్లు కు తొలి ఓటు వేసే అదృష్టం నాకు దక్కింది
### ○కేసీఆర్ ఉద్యమ పోరాటం - తరతరాలకి స్ఫూర్తి: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, నవంబర్ 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ ఉద్యమం ఈ తరం మాత్రమే కాదు, రాబోయే తరాలు కూడా స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని, ఉద్యమానికి కొత్త దిశ ఇచ్చిన మహోన్నత ఘట్టం దీక్ష దివస్ అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసీఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో 29 నవంబర్ కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్, రాష్ట్ర ప్రజల కలల్ని నిజం చేసిన ప్రజా పోరాట దినంగా నిలిచిపోయిందన్నారు. దశాబ్దాలుగా అందని తెలంగాణ స్వప్నానికి కేసీఆర్ చూపిన అహింసాయుత పోరాట మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేసిందన్నారు. నిరాహార దీక్షతో కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటాన్ని ముందుకు నడిపారనే విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్లు నాడు పోరాడిన తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు త్యాగాలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవ జీవనం అన్నీ ఉద్యమ ఫలితమేనని ఆయన అన్నారు. నేడు తెలంగాణను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని, గతంలో ఎలా పోరాడామో నేడు కూడా అదే స్ఫూర్తి కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్ష దినోత్సవం సందర్భంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకుని, ప్రజల మధ్యకు వెళ్లి దీక్ష ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. కేసీఆర్ స్ఫూర్తి, కేటీఆర్ నాయకత్వం, ఉద్యమ నాయకులు శ్రమ ఇవన్నీ కలిసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాయని నామ విశ్వాసం వ్యక్తం చేశారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా ఆ బిల్లు పై తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరా..

# సేవకు లభించిన విశిష్ట గుర్తింపు

## కుడారపు సూరిబాబుకు న్యూహెూప్ థియోలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్






**ఖమ్మం,(జనంసాక్షి) :** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు కుడారపు సూరిబాబు సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందంజలో నిలుస్తున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి విపత్కర పరిస్థితుల్లో ఆయన అందించిన సహాయం అనిర్వచనీయమైనది, మరచిపోలేని సేవాగాథగా నిలిచింది. సమాజ సేవతో పాటు విద్యా రంగానికి సేవ చేయడం తన ధర్మంగా భావించిన సూరిబాబు, విద్యను అందరికీ చేరువ చేయాలనే మహత్తర ఆశయంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం యుపిహెచ్ కాలనీలో నలంద విద్యాసంస్థ, మంచుకొండ గ్రామంలో ఇన్స్పైర్ విజన్ స్కూల్ స్థాపించి, విద్యా సేవలను విస్తృతం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ వ్యయంతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అమూల్యం. చదువుకోవాలనే తపన ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను గుర్తించి వారికి విద్యాదానం చేస్తూ అనేక కుటుంబాలకు వెలుగులు నింపుతున్నారు.

**ఆశయానికి ఆమె సహకారం**

సూరిబాబు ఆశయాన్ని సాకారం చేసేందుకు ఆయన భార్య కుడారపు ఉషా మాధురి భర్త అడుగుజాడల్లో నడుస్తూ విద్యాసంస్థల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నారు. విద్య సేవను ఒక సమగ్ర బాధ్యతగా తీసుకుని సమాజానికి తమ వంతు సేవను అందిస్తున్నారు.

**సేవలకు గుర్తింపు.. డాక్టరేట్ ప్రధానం**

ఈ విశిష్ట సేవలను గుర్తించిన న్యూహెూప్ థియోలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ సూరిబాబుకు గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. హైదరాబాద్ త్యాగరాజ కళాక్షేత్రంలో జరిగిన





కార్యక్రమంలో ఈ ప్రతిష్మాత్మక పురస్కారాన్ని సూరిబాబుకు అందజేసి ఘనంగా సత్కరించారు. సూరిబాబుకు డాక్టరేట్ ప్రధానం చేయటం పట్ల ఖమ్మం జిల్లాలోని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, సామాజిక సేవ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నేటి యువతకు జ్యోతిబాపూలే జీవితం ఆదర్శం

**కోదాడ (జనంసాక్షి):**
మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి ని శుక్రవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలోహుజూర్ నగర్ రోడ్డులోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుండెపంగు రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యే నవ నాగరికతకు పునాది అని ఆయన చేసిన బోధన నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహాత్ముడి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం పాండు, కాంపాటి. శ్రీను, పంది తిరుపతయ్య, గంధ రంగయ్య, కత్తి సైదులు, బాజన్, కాంపాటి పుల్లయ్య, పిడమర్తి గాంధీ, పాలడుగు సంజీవ్, గంధం జాని, కుడుముల రాంబాబు, ఖాజా గౌడ్, కారుమంచి శ్రీనివాసరావు,దాదావాలి, ఫిరోజ్,రఫీ, పిడతల శ్రీను, రజని, కుడుముల రాజు,గండెపంగు రవి, వీరబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**కొండమల్లేపల్లి, నవంబర్ 28 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన యాదయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ వార్డు సభ్యులు గిరి శేఖర్, శివర్ల యాదగిరి, పంగ రామయ్య, గుండెబోయిన శ్రీను, బొడ్డుపల్లి అంజితో పాటు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలందరినీ తమ కుటుంబ సభ్యులుగా కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ ముఖ్య నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, పంగ యాదయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్, బక్కతట్ల వెంకటయ్య, బొడ్డుపల్లి నిరంజన్, కన్నె ఇద్దయ్య, ఆదిరాల రమేష్, శంకర్, నరసింహ, ఫయాజ్, మున్నా, బొడ్డుపల్లి వెంకటయ్య, శివ, శ్రీను, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం, దగా చేసి అధికారంలోకి వచ్చింది

**నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**



**హాలియా జనంసాక్షి నవంబర్ 28**
ప్రజలకు ఇస్తానన్న సంక్షేమ పథకాలు ఇవ్వకుండా లక్షల రూపాయల కోట్లతో తెలంగాణా రాష్టాన్ని దోచుకుని వాళ్ళ జేబులు నింపుకుంటున్నారు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోములభగత్ అన్నారు శుక్రవారం నాడు హాలియాలో పెద్దవూర మండలం. చింతపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42 % ఇస్తామని చెప్పి 17 % మాత్రమే ఇచ్చి బీసీలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించి కెసిఆర్ గారికి బహుమతిగా ఇవ్వాలి అని పేర్కొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలి

కోదాడ( జనం సాక్షి):
స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున 50 శాతం యువకులను పోటీలో నిలిపి వారికి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని ఖానాపురం గ్రామానికి చెందిన యువకులు కోరారు. ఈ మేరకు పార్టీ తరపున నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య కు వినతి పత్రం అందించారు. తప్పనిసరిగా మండల పార్టీ దృష్టికి విషయం తీసుకువెళ్తానని వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల వీరయ్య ,సురగాని చంద్రశేఖర్ ,గోవింద మహేష్, గాదె రామారావు,గాదె సైదాబాబు, హరీష్ ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**చౌటుప్పల్ నవంబర్ 28 (జనంసాక్షి):** పట్టణ కేంద్రం లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం గిర్కటి నిరంజన్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యం సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో అయ్యప్ప కృపతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, వ్యవ స్థాపక అధ్యక్షుడు బోబ్బిళ్ళ మురళి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చి రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉడుగు మల్లేష్, చింతల సాయిలు , దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తడూరు పరమేష్, తొర్రునూర్ నర్సింహా గౌడ్, సంగిశెట్టి శివ, శంకర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, యాదయ్య, చిన్నం బాలరాజు, పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, బోరేం రాజశేఖర్ రెడ్డి, తిరందాస్ జగన్నాథం, బాలకృష్ణ, రాజేష్, కృష్ణ, శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రావణ్, గణేష్, విజయ్ రెడ్డి, తేజశ్వర్, మహేష్ గౌడ్, నర్సింహా, మహేష్ గౌడ్, ఈశ్వర్, కిరణ్ గౌడ్, ముషీర్, మల్లేష్, సత్యనారాయణ, సతీష్ గౌడ్, వెంకటేష్, లింగస్వామి, వెంకటేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్య బాల విద్యార్థుల ప్రతిభ విద్యార్థుల ను సన్మానించిన ప్రిన్సిపాల్ సౌజన్య

**భువనగిరి రూరల్,నవంబర్ 28 (జనంసాక్షి)**
భువనగిరి మండలం అనాజీపూర్ గ్రామం లోని స్థానిక దివ్య బాల స్కూల్ లో జిల్లా స్థాయి వ్యాస రచన మరియు చిత్ర లేఖనా గగన అస్మిత్ అథ్లెటిక్స్ పోటీలో దివ్య బాల విద్యార్థుల జిల్లా స్థాయి లో ప్రతిభ చూపించారు. వారిని స్కూల్ యాజమాన్యం పాఠశాల ఫౌండర్ కట రాజులు కారస్పండెంట్ చిన్నప్ప మరియు ప్రిన్సిపాల్ సౌజన్య ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు విద్య లో నే కాకుండా క్రీడా రంగం లో కూడ ముందుకు రావాలి అని తెలిపారు.

# హ్యాట్రిక్ కు సిద్ధమైన ధారావత్ చందు నాయక్

## నామినేషన్ వేసిన చందు నాయక్





**బూర్గంపహాడ్ నవంబర్ 28 (జనంసాక్షి)**

బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీ ఎన్నికల బరిలో ధారావత్ చందు నాయక్ హ్యాట్రిక్‌కు సిద్ధమ య్యారు. మేజర్ పంచాయతీ స్థానం అయిన సారపాక సర్పంచ్ స్థానానికి మూడోసారి ధారావత్ చందు నాయక్ శుక్రవారం స్వతంత్ర అభ్యర్థిగా భారీ ఎత్తున అభిమానుల నడుమ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో రెండుసార్లు సర్పంచ్గా పనిచేసిన ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు సారపాక పట్టణ ప్రజల ఆదరాభిమానాలు మెండు గా ఉన్నాయి. ఆయన సర్పంచిగా చేసిన హయాం లో ఐటీసీపై ఒత్తిడి తీసుకువచ్చి, 18 లక్షలు మాత్రమే ఉన్న పన్నుల ఆదాయాన్ని సంవత్సరానికి రూ. 1.56 కోట్లు వరకు పెంచిన ఘనత ఆయనది. పట్టణానికి మౌలిక సదుపాయాల విషయంలో రాజీ లేకుండా ఇంటింటి మంచినీరు, ధారావత్ ఫంక్షన్ హాల్, వీధిలైట్లు కూడలిలో సెంటర్ లైటింగ్, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రత్యేక అభివృద్ధి పనులు చందు నాయక్ చేశారు. 20 ఏళ్లపాటు సారపాక సర్పంచ్గా ధరావత్ రాజు బాటలోనే తనయుడు చందు నాయక్ ప్రజాసేవలు నిర్వహించడం, సారపాక అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు. సారపాక ప్రజలు అభిమానులు ధారావత్ చందు నాయక్ కు అడుగడుగున నీరాజనాలు పలుకుతున్నారు. ఆయన గెలుపు ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## రూరల్ మండల జిపిఓ కమిటీ

# ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం రూరల్, నవంబర్ 28:(జనంసాక్షి)**

గ్రామ పరిపాలన అధికారిరూరల్ మండల కమిటీని శుక్రవారం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాచిరాజుగూడెం జీపీవో గా పనిచేస్తున్న వనం శ్రీనివాస్, కార్యదర్శిగా ఎం.వీపాలెం జీపీవోగా పనిచేస్తున్న పద్మ, కోశాధికారిగా ఆరెంపుల జీపీవోగా పనిచేస్తున్న ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులుగా వీరాబాబు, కోటేశ్వరరావు, రమేష్, నాయక్, అనిల్, నాగేంద్రబాబు, నర్సింగ్ కొండలరావు, అనిత, కవిత, రమ్యశ్రీ రవికుమార్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రూరల్ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. భూ భారతి చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని తహసీల్దార్ జీపీవోలకు సూచించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో జీపీవోలు ముందుండాలన్నారు. నూతన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు.




## చెకుముకి సైన్స్ పోటీలో ద్వితీయ స్థానం సాధించిన చింతకుంట్ల విద్యార్థులు

**నేరేడుచర్ల నవంబర్ 28( జనంసాక్షి) :**

సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీలో నేరేడుచర్ల మండలం చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం విద్యార్థులు రెండవ స్థానం సాధించి సత్తా చాటారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు యశ్వంత్, ముజాహిద్దీన్,అమాన్ అలీ, ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వెంకట్ రెడ్డి, ఎరగని రామానుజం గౌడ్, కొండయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను, అభినందించారు.



## మున్సిపాలిటీలోని అమృత్ పథకం పనులు స్మశానవాటిక నిర్వహణ పట్ల ఆకస్మిత పరిశీలన

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**

అమృత్ పథకం 2.0 లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పాత నేరేడుచర్ల గ్రామంలోని చెరువు కట్ట ఆధునీకరణ పనులు, పట్టణంలోని పలుచోట్ల జరిగే వాటర్ ట్యాంకుల నిర్మాణం,మురుగునీటి నిర్వహణ, మౌలిక సదుపాయాల పనుల గురించి, పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులు మరియు సమస్యల గురించి మున్సిపాలిటీ కమిషనర్ అశోక్ రెడ్డి కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని స్మశాన వాటికలో దహన కార్యక్రమాలే కాకుండా సమాధి కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని, సమాధి, దహన కార్యక్రమాలు ఒకే స్థలంలో జరగడం వలన అందరికీ ఇబ్బంది అవుతుంది కనుక సమాధి కార్యక్రమాలకు ప్రభుత్వం రెండు ఎకరాల స్థలాన్ని తక్షణమే కేటాయించాలని, అదే విధంగా స్మశానవాటికను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఒక కాపలా మనిషిని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, పట్టణ నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం

**- రెండవరోజు సర్పంచ్ స్థానానికి 15, వార్డు స్థానానికి 38 నామినేషన్లు దాఖలు..**

**బూర్గంపహాడ్ నవంబర్ 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. గురువారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. మండలంలో మొత్తం 8 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా 18 పంచాయతీలకు సంబంధించి తొలిరోజు 15 మంది సర్పంచ్ స్థానాలకు, 38 మంది వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి (ఎంపీడీవో) జమలారెడ్డి తెలిపారు. బూర్గంపహాడ్ నుంచి సర్పంచ్ స్థానానికి ముగ్గురు, వార్డుకు ఒకటి, ముసలిమడుగు నుంచి సర్పంచ్ నాలుగు, వార్డుకు ఇద్దరు, లక్ష్మీపురం నుంచి సర్పంచ్ కు ఒకరు, వార్డుకు ఏడుగురు, సారపాక నుంచి సర్పంచ్ స్థానానికి ముగ్గురు వార్డుకు 15, పినపాక పట్టి నగర్ సర్పంచ్ స్థానానికి ఒకటి వాడు స్థానానికి ఒకటి, నకిరేపేట సర్పంచ్ స్థానానికి ఒకటి, వార్డుకు నాలుగు, తాళ్ల గుమ్మూరు సర్పంచ్ స్థానానికి ఒకటి, కృష్ణ సాగర్ సర్పంచ్ స్థానానికి ఒకటి వార్డు స్థానానికి ఆరు, నాగినిప్రోలు వార్డు స్థానానికి ఒకటి, సోంపల్లి ఒకటి వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారన్నారు.

# ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ

## రసవత్తరంగా పలు గ్రామాల రాజకీయం




**బోనకల్, నవంబర్ 28 (జనంసాక్షి):**

బోనకల్ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలకు గాను శుక్రవారం వరకు సర్పంచ్ స్థానాలకు మొత్తం 30 మంది అభ్యర్థులు , వార్డు స్థానాలకు 210 వార్డులకు గాను శుక్రవారం వరకు 63 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లకు శనివారం చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 29వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించవచ్చు. నవంబర్ 30వ తేదీ నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుంది. వీటిపై డిసెంబరు 1న వినతులను స్వీకరిస్తారు. డిసెంబర్ 2వ తేదీన ఆయా దరఖాస్తులను పరిష్కరిస్తారు. డిసెంబర్ 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు ఛాన్స్ ఉంటుంది. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.నామినేషన్లు వేసే అభ్యర్థులు కొత్త బ్యాంక్ అకౌంట్లు తీస్తున్నారు. దీంతో బ్యాంకుల వద్ద సందడి వాతావరణం కనిపిస్తోంది. ఎన్నికల వ్యయ పరిశీలన కోసం అభ్యర్థులకు కొత్త బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి. అంతేకాకుండా నామినేషన్ పత్రాల్లో తప్పులు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. మరోవైపు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా సందడి వాతావరణం ఉంది.మూడు నాలుగు గ్రామాలను కలిపి క్లస్టర్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో నామినేషన్లు వేసేందుకు ఛాన్స్ కల్పించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులుగా ఆర్వోలు, ఏఆర్వోలు వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల నగదు డిపాజిట్ కూడా వారికే అప్పగించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం టీ పోల్ యాప్ ను ప్రారంభించింది. దీని ద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరాలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఓటర్లు తమ ఓటరు స్లిప్ , పోలింగ్ స్టేషన్ వివరాలను డౌన్ లోడ్ చేసుకునే వీలుంటుంది. మొత్తంగా బోనకల్ మండల వ్యాప్తంగా రాజకీయం రసవత్తరంగా మారింది మండల స్థాయి నాయకులు వారి స్వగ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేస్తున్నారు. మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో ఇద్దరూ బలమైన నాయకుల మధ్య పోటీ హోరాహోరీగా ఉండబోతుంది అని పలువురు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కలకోట సర్పంచ్ అభ్యర్థి అయిన పైడిపల్లి కుటుంబం శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు అయితే వారి గెలుపు ఏకగ్రీవమయే అవకాశం ఉందని , ఒకవేళ ఎన్నికలు జరిగినా పైడిపల్లి విజయం ఖాయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు . మిగతా గ్రామాలలో పోరు ఉత్కంఠ భరితంగా ఉండబోతుందని ప్రజల అంచనా వేస్తున్నారు.

జనంసాక్షి

# స్థానిక ఎన్నికల షెడ్యూల్లో బీసీలకు అన్యాయం

## బీసీ సంఘ కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు



**టేకులపల్లి, నవంబర్ 28(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన స్థానిక ఎన్నికల షెడ్యూల్ లో బీసీల ఊసే లేకపోగా కనీసం జనరల్ స్థానాల కేటాయింపులో కూడా తీవ్రమైన అన్యాయం జరిగిందని టేకులపల్లి మండలం బీసీ సంఘం కన్వీనర్, బేతంపూడి సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి వద్ద అత్యవసరంగా ఏర్పాటు చేసిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో జనరల్, వార్డులను ఎస్టీలకు, ఎస్టి వార్డులను జనరల్ అభ్యర్థులకు కేటాయించా రని అన్నారు. దీంతో జనరల్ స్థానాలు కావడం వలన ఎస్టీ అభ్యర్థులు కూడా వార్డులకు పోటీ చేసే అవకాశం ఉన్నందున జనరల్ అభ్యర్థులు పోటీ చేసిన గెలిచే అవకాశం లేదని వాపోయారు.ఈ పరిస్థితిని అర్థం చేసుకుని జనరల్ అభ్యర్థులకు న్యాయం చేసేందుకు అన్ని పార్టీల అగ్ర నాయకులు ఆలోచించాలని కోరారు. జనరల్ స్థానాలలో జనరల్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని ఆయన కోరారు. కొన్ని వార్డులను జనరల్ కు కేటాయించిన స్థానాల్లో ఎస్టి అభ్యర్థులను నిలపకుండా ప్రధాన పార్టీలు ముందుకొస్తే ఇచ్చిన జనరల్ స్థానాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.అందుకు ప్రధాన పార్టీలు చొరవ తీసుకోవాలని కోరారు.

**నేడే బీసీ సంఘం సమావేశం :**

శనివారం (నేడు) ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి వద్ద బీసీ సంఘం, మైనార్టీ ,ఓసి సంఘాల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల గురించి అన్ని కుల సంఘాల నాయకులతో చర్చించి తదుపరి కార్యచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు ఎన్నికలకు వెళ్ళొద్దని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీలకు రిజర్వేషన్ లో తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంఘాల జేఏసీ మండల కన్వీనర్ అన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి అన్ని కుల సంఘాల నాయకులు తప్పకుండా హాజరు కావాలని, కీలకమైన ఈ సమావేశంలో కీలకంగా చర్చించాల్సిన అవసరం ఉందని, జరగబోయే స్థానిక ఎన్నికల్లో మన బీసీల పాత్ర చాలా ముఖ్యమై నది అన్నారు.ఈ సమావేశంలో నర్సింగ్ లక్ష్మయ్య, తవుడోజు భిక్షమయ్య,అన్నారపు వెంకటేశ్వర్లు, సింగం చినరాజేశ్వరరావు, మావునూరి రమేష్, మావునూరి రాజు,ఆరెళ్ళ రాజు,కే సురేష్, చిర్ర వెంకటయ్య, మెంతేన ప్రభాకర్,మంతెన సంజీవ రావు, నెల్లూరి ప్రకాష్, ఆమెద రేణుక, కదుదుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సమరంలో సిపిఎం పార్టీ

# అభ్యర్థులను గెలిపించాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని..



**చింతకాని , నవంబర్ 28 (జనంసాక్షి)** చింతకాని మండల పరిధిలో 11వ తారీకు జరగబోయే మొదటి విడత స్థానిక సమరంలో సిపిఎం పార్టీ అభ్యర్థులను అన్ని గ్రామాలలో అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కోరారు. శుక్రవారం కోదుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు నాయకులు శాఖ సభ్యులు శాఖ కార్యదర్శి పట్టుదలతో పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. వివిధ గ్రామాలలో వేరే పార్టీలతో పొత్తులు ఉండి మన పార్టీ అభ్యర్థులుగా బరిలో ఉన్న చోట కూడా శక్తి వంచన లేకుండా పనిచేసి ఆదిత్యంలో వచ్చేందుకు కృషి చేసి గెలిపించి నప్పుడే పార్టీని బలోపేతం చేసినట్లు అవుతుందని ఆయన అన్నారు నామినేషన్ దగ్గర నుండి ఎన్నికలు పూర్తయి అతవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా ప్రతి వార్డు చూసుకొని జాగ్రత్త పడాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము శాకా సెక్రెటరీ నక్కనబోయిన శాంతారావు తిగుళ్ల నాగులు కోడె సాయి నక్కన పోయిన వీరబాబు మాదినేని రవి బందెల కళ్యాణ్ శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

**చౌటుప్పల్ నవంబర్ 28(జనంసాక్షి)** మాజీ సర్పంచ్, సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ మండల నాయకుడు మొగుదాల రమేష్ లు అన్నారు. దివంగత కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి సంతాప సభను పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించారు. సీపీఎం, వివిధ పార్టీల నాయకులు పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాల్ రెడ్డి క్రమశిక్షణ, పట్టుదల కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన పేదలకు పెన్నిధిగా, వెనుకబడిన వర్గాల వారికి ఆప్త బాంధవుడుగా నిలిచారని తెలిపారు. చౌటుప్పల్‌కు పిలాయిపల్లి కాలువను తీసుకు వచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. 2006లో చౌటుప్పల్ చెరువు నిండి కట్ట తెగే దశలో, ఆయన రాత్రికి రాత్రి అహర్నిశలు కష్టపడి పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడిన మహానుభావుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేల్ శ్రీనివాస్, వంటల రవి యాదవ్, పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

# ఎస్సై పొదిల వెంకన్న

## స్థానిక ఎన్నికల పై పోలీసులు ప్రత్యేక నిఘా

## నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్న ఎస్సై



**బోనకల్, నవంబరు 28,(జనంసాక్షి):** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శుక్రవారం బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం,షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. క గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే,ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టును ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు.కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని,వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని ఎస్సై వెంకన్న తెలిపారు.


Source: The Statesman

# రాజకీయ రంగ ప్రవేశానికి ఎదురుచూస్తున్న యువత

## నా ఊరు నా గ్రామ అభివృద్ధి అంటూ ముందుకు సాగునున్న యువత..

**దమ్మపేట నవంబర్ 28(జనం సాక్షి):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత రంగ ప్రవేశానికి అన్ని విధాలుగా సంసిద్ధంగా తయారవుతున్నారు.నా గ్రామం నా ఊరు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలి అనే సిద్ధాంతంతో రాజకీయ రణరంగం బరిలో నిలవాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో యువత మొత్తం రహస్య మంతనాలు జరుపుతూ వార్డు మెంబర్ నుంచి అన్ని స్థానాల్లో తమకు అనుగుణంగా ప్రజల్లో మమేకమైన అభ్యర్థిని నిలబెట్టాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థులను నిలబెడతారు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఏ అభ్యర్థులను నిలబెడతారో వేచి చూడాలి,ఈ క్రమంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే నాయకుడు కోసం ప్రజలు వేచి చూస్తున్నారు.అనే ఒక నినాదంతో యువత రాజకీయ రంగ ప్రవేశానికి గ్రామ అభివృద్ధి కొరకై రాజకీయ రంగ ప్రవేశానికి సుముకుత చూపుతూ యువత రాజకీయాల్లో రాణించాలి అని పలువురు తెలిపిన మాటలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్



**భువనగిరి, నవంబర్ 28(జనంసాక్షి)** భువనగిరి జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నిర్వహించడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి చంద్రిక, కో ఇంచార్జి యశ్వంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్,సాయి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం,రేగు రమేష్, భువనగిరి ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు వాసుదేవ్, మంగ కిరణ్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలు, సందీప్ ప్రధాన కార్యదర్శులు కొంతం నవీన్, మండల ప్రధాన కార్యదర్శి లోడే శ్రీకాంత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు మెడికల్ క్యాంప్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) ఖమ్మం నందు, విద్యార్థులకు యు పి హెచ్ సి మామిళ్లగూడెం, మెడికల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయేమో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, ఏఎన్ఎం దయామణి, నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థం ప్రతి నెల 30 ఉచిత వైద్య సేవలు

### సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ - దేవరకొండ

**దేవరకొండ, నవంబర్ 28 (జనంసాక్షి)**
ప్రతి క్షణం పేద ప్రజలకు వైద్య సేవలు అందించి,వారికి బాసటగా నిలిచి పట్టణ మరియు పరిసప్రాంత ప్రజలకు సుపరిచితులైన కీర్తిశేషులు డాక్టర్ రాములు నాయక్ జ్ఞాపకార్థం సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ లాప్రోస్కోపిక్ సెంటర్ నందు ఇకపై ప్రతి నెల 30వ తేదీ ఉచిత (ఓపి) వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రవళిక – డాక్టర్ ఆంజనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ వద్ద ప్రతి రోజు స్త్రీ %ఌ% ప్రసూతి, ఇన్ఫెర్టిలిటి సేవలతో పాటు అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. అధునాతనమైన లాప్రోస్కోపిక్, అల్ట్రాసౌండ్ స్కాన్, డిజిటల్ ఎక్స్ రే, ల్యాబ్, సి టీ స్కాన్, అంబులెన్స్ సౌకర్యం ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో సైతం ఉచిత ఓపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని,తాము ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి ఆరోగ్యవంతమైన దేవరకొండగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని అన్నారు.




## ధరణి అప్లికేషన్‌కు భూభారతిలో మోక్షం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆదేశాలతో పాసుబుక్ ఇష్యూ

**ఖమ్మం రూరల్, నవంబర్ 28:(జనం సాక్షి)**
ఓ ఎన్నారై2022లో ధరణిలో చేసుకున్న అప్లికేషన్ కు భూభారతిలో మోక్షం లభించింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆదేశాలతో తహసిల్దార్ రాంప్రసాద్ మూడు రోజుల్లో ఎన్నారై కు పాస్ బుక్కులు ఇష్యూ చేశారు. వివరాల్లోకి వెళితే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన పసుపులేటి రాజగోపాల్ అమెరికాలో స్థిరపడ్డాడు. ఇతనికి ఎదులాపురం రెవిన్యూలోని సర్వే నెంబర్ 19లో కుంట, సర్వేనెంబర్20 లో 31 కుంట, 327 సర్వే నెంబర్లు 20గుంటలు భూమి ఉంది. దీనికోసం తన ఎన్నారై పోర్టల్ నుంచి 2022లో అప్లికేషన్ చేసుకున్నాడు. కానీ దీనిపై అప్పటి అధికారులు స్పందన లేకపోవడంతో అది అలాగే తహసిల్దార్ లాగిన్ లో ఉండిపోయింది. ఈ నేపథ్యంలో సదరు ఎన్నారై జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిసెట్టికి వాట్సప్ ద్వారా తన పరిస్థితిని విన్నవించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ రాంప్రసాద్ కు సమాచారం అందించారు. దీనిని తన లాగిన్ లో పరిశీలించిన తహసిల్దార్



అప్లికేషన్లో ఉన్న సమస్యలను సదరు ఎన్నారై తో చర్చించారు. అలాగే ఇక్కడి వారి కుటుంబ సభ్యుడైన వెంపటి సురేందర్ ద్వారా పత్రాలను తెప్పించుకొని, పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పాసుబుక్కును ఇష్యూ చేశారు. ఆ భూమికి సంబంధించిన పత్రాలను శుక్రవారం తన కార్యాలయంలో సురేందర్కు అందజేశారు. కాగా పాస్ బుక్ ఇష్యూ కావడం పట్ల ఎన్ఆర్ఐ పసుపులేటి రాజగోపాల్ తన వాట్సప్ వేదికగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిసెట్టి, తహసిల్దార్ రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపాడు. సుమారు మూడు సంవత్సరాల పైబడి ఉన్న సమస్య పరిష్కారం కావడం పట్ల హర్షం వ్యక్తపరిచాడు.



## విలేఖరిని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ సండ్ర

**పెనుబల్లి, నవంబర్ 28(జనం సాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామానికి చెందిన ప్రెస్ మీడియా విలేఖరి వంగా షణ్ముఖని శుక్రవారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు, షణ్ముఖ ఇటీవల అనారోగ్యానికి గురై బైపాస్ సర్జరీ చేయించుకున్నారు, విషయం తెలుసుకున్న సండ్ర వెంకట వీరయ్య వి ఎం బంజర్ లోని షణ్ముఖ గృహంలో కలుసుకొని ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, సండ్ర వెంట బి ఆర్ ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, వంగా గిరిజాపతి, మాజీ జెడ్ పి టి సి చెక్కిలాల మోహన్ రావు,లక్కినేని వినీల్ , వంగా చిన్నపండు, వేముల బాబురావు, తావు నాయక్, మంగు నాయక్,మల్లెల సతీష్, మల్లెల శ్రీనివాస రావు, పొట్లపల్లి నాగప్రసాద్ పాల్గొన్నారు.

## ఫిలా టెలి ఎగ్జిబిషన్ ని తిలకించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**ఖమ్మం నవంబర్ 28, (జనంసాక్షి):**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నగరంలోని ఎన్ఎస్పీ కాలనీలో ఉన్న డిబిఆర్సి భవన్ లో ఏర్పాటు చేసిన ఫిలా టెలి ఎగ్జిబిషన్ ను శుక్రవారం తిలకించారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన ప్రాచీన పోస్టల్ స్టాంప్ ల సేకరణను, ప్రాచీన నాణేలు, ప్రస్తుత నాణేలను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. పోస్ట్ కార్డులను, ఎన్వలప్ కవర్లను పరిశీలించారు. అనతి కాలం నుంచి మొదలుకొని ఇప్పటివరకు అందుబాటులో ఉన్న పోస్టల్ స్టాంపులు, నాణేలను తిలకించి వాటి వివరాలను సేకరించారు. ఈ



సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందుబాటులో ఉంచిన పోస్టల్ స్టాంప్ లతో పాటు పలు దేశాల పోస్టల్ స్టాంప్ లు, ప్రాచీన కాలంలో వాడిన నాణేలను ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థు లు వాటి వివరాలను తెలుసుకునే అవకాశం ఏర్పడింది అని తెలిపారు. ఇటువంటి ఎగ్జిబిషన్లను వివిధ అంశాలపై



ఏర్పాటు చేస్తే పలు అంశాలపై విద్యార్థులకు ప్రయోజనకరం, వివరాల పట్ల అవగాహన పెంచుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**ఖమ్మం, (జనంసాక్షి):**
లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వక్తలు పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ కళాశాల లోని ఇంజనీరింగ్ సెమినార్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షత సమావేశం నిర్వహించడం నిర్వహించారు.లంబాడీలు ఎస్టీలు కాదు అనే ఉద్యమం లో విద్యార్థుల పాత్ర ఏంటి, విద్యార్థి ఉద్యమమే కీలక పాత్ర పోషించాలన్నారు. అధివాసి విద్యార్థి సంఘం పూర్తి స్థాయి నిర్మాణాలు చెయ్యాలన్నారు. స్టేట్ కమిటి, జిల్లా కమిటీ, యూనివర్సిటీ కమిటీలు వేసి ఉద్యమంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని చెప్పారు. ముఖ్య అతిధులు గా తుడుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ సిద్ధబోయినా లక్ష్మి నారాయణ, అధివాసి విద్యార్థి సంఘం రాష్ట పొలిట్ బ్యూరో సభ్యులు వాసం ఆనందు, సున్నం సతీష్ పాల్గొని మాట్లాడారు.

## క్రియాశీలంగా ఉన్న స్థానాలకు తప్పకుండా పోటీ చేయాలి



**చౌటుప్పల్ నవంబర్ 28(జనంసాక్షి)**
సీపీఐ పార్టీ శాఖలు క్రియాశీలంగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు తప్పకుండా పోటీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డిలు తెలిపారు. పట్టణ కేంద్రంలోని సీపీఐ మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీపీఐ పార్టీ నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా, పేద ప్రజల సంక్షేమం కోసం, వారి సమస్యలపై నిరంతరం పనిచేసే ఏకైక పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా అని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థులను రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రోషణ గారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య, కడవేరు కౌసల్య, యాదయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్ర స్వాములకు పండ్లు పంపిణి

**చింతపల్లి, నవంబర్ 28(జనంసాక్షి)**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామం నుండి ఆంజనేయ స్వామి భక్తులు మద్దిమడుగు వరకు పాదయాత్రగా బయలుదేరుతున్నారు.. ఈ పాదయాత్ర చింతపల్లి మండల కేంద్రం నుండి వెళ్తుండగా చింతపల్లి ఆంజనేయ స్వాములు మంచాల స్వాములకు పండ్లను వాటర్ బాటిలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి గురుస్వామి గోడుగు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి కోరిన కోరికలు తీర్చే దేవునిగా ఆ మద్దిమడుగు కొండల్లో వెలసిన దివ్య రూపమైన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి పాదయాత్ర చేయడం ఎంతో ఆనందకరమని అన్నారు … ఈ కార్యక్రమంలో గురు స్వామి మెండే రాము, వంగాల రమేష్, పానగంటి మహేష్,దేవ్ సింగ్, మహేందర్, రాకేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరావు సేవకు దక్కిన పురస్కారం..

- 1628 మందికి రికార్డు స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు
- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో



**మణుగూరు, నవంబర్ 28 (జనంసాక్షి):**
ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక మంది వృద్ధులు, రోజువారీ కూలీలు, పేద కుటుంబాలకు చెందిన పెద్దలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయాల్సిన పరిస్థితులు చాలా ఉన్నాయి. కంటి ఆపరేషన్ అంటే ఖరీదైన చికిత్సలు, నగరానికి వెళ్లలేని పరిస్థితి ఆసుపత్రి ఖర్చులు చూస్తే భయభ్రాంతులకు గురయ్యే స్థితి ఇవన్నీ తనలోనే ఆలోచించుకుంటు నెలల తరబడి కంటి సమస్యలతో బాధపడేవారు. అలాంటి సమయంలో జిల్లా ప్రధాన అధికారి జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ సునీల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాలు నిర్వహిస్తూ, వేలాది మందికి వెలుగునిచ్చే కంటి ఆపరేషన్ చేసిన ఆప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావు సేవలు నిజంగా అభినందనీయం.

**సేవకి పురస్కారం :**
భద్రాద్రి జిల్లాలోని పినపాక భద్రాచలం నియోజకవర్గాలలో ఆంధత్వముతో బాధపడుతున్న నిరుపేదలైన అందులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో 1628 మందికి రికార్డు స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినందుకు మణుగూరు ఏరియా హాస్పిటల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావుకి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,టీవీవిపి కమిషనర్ తెలంగాణ డాక్టర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా అత్యుత్తమ పురస్కారం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు.

**మానవత్వం ఉన్నంతవరకు, వెలుగు ఆగదు:**
అధికారుల అండదండలు స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం ఉన్నంతవరకు చూపులేని ఎంతోమందికి వెలుగునిస్తూనే ఉంటారు.ఖరీదైన వైద్య సేవలు అందుబాటులో లేకపోతే మానవత్వంతో చేసిన ఒక్క సేవ ఎన్నో కుటుంబాలను వెలుగులోకి తీసుకురాగలదు.ఈ శిబిరాల ద్వారా ఇప్పటి వరకు వేలాది మంది జీవితాల్లో వెలుగు, రెటినా సమస్యలు, కంటి తలుపుల దగ్గర దూరం చూపు లాంటి ఎన్నో సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలను చేసి ఆపద్బాంధవుడులా ఆదుకునీ వారికి కంటి వెలుగునిచ్చి బోసినవ్వుల్లో ఆనందాన్ని చూశారు.అంతమంది మొఖా ల్లో ఆనందం వెనుక ఎంతో మంది సేవా మానవత్వం కనిపిస్తోంది.

**వైద్యులకు రుణపడి ఉంటాను**



నా పేరు తిరుపతమ్మ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో కంటి చికిత్స చేయించుకున్నాను. శిబిరాల్లోని వైద్యులు కేవలం శస్త్రచికిత్స మాత్రమే కాదు, ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిలా చూసుకుంటారనే విషయం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కంటి పరీక్ష, మందులు, అవసరమైతే ఆపరేషన్, ఆపరేషన్ అనంతర సంరక్షణఇవన్నీ పూర్తిగా ఉచితంగా అందించడం వారి మానవత్వం స్పష్టంగా కనిపిస్తుంది. మొదటిసారి తమ మనవరాళ్ల ముఖాలు స్పష్టంగా చూసి ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నాను. నాలా ఎంతోమంది చూపు లేక తన పనులు తను చేసుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ వెలుగు లోకాన్ని చూపినందుకు వైద్యులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు.

# పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్











**కల్లూరు నవంబర్ 28 (జనంసాక్షి)…**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారంజరిగిన పలు శుభ కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులతో కలిసి పాల్గొన్నారు. కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిల్డర్, భాగం ప్రభాకర్ చౌదరి దంపతులు కల్లూరు పట్టణ పరిధిలోని చంద్రుపట్ల రహదారి ప్రాంతంలో ఆధునిక హంగులతో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. తదుపరి భాగం ప్రభాకర్ దంపతులు నూతన స్వగృహంలో పండితుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటుచేశారు. నూతన గృహప్రవేశం సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని భాగం ప్రభాకర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాగం ప్రభాకర్ దంపతులకు ఎమ్మెల్యే రాగమై నూతన వస్త్రములను బహుకరించారు, అదేవిధంగా భాగం ప్రభాకర్ దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందును శాలువాతో ఘనంగా సత్కరించి పసుపు కుంకుమ పూలు తాంబూలాలతో సహా నూతన వస్త్రములు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుని చిత్రపటం మెమొంటోను ఎమ్మెల్యే రాగమయికి బహూకరించారు. అనంతరం శాంతినగర్ లో జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే రాగమయి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కల్లూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయం చైర్మన్ దారా రంగా. కీసర మోహన రెడ్డి, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆలకుంట నరసింహారావు, ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లపురెడ్డి అనిమిరెడ్డి, బొల్లం రామారావు, కత్తి కృష్ణారెడ్డి, రాహుల్ ప్రియాంక గాంధీ సేన(కాంగ్రెస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాబీబ్ మెట్రో.. మత్స్య సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మర్సకట్ల బాలసౌరి, బండి వీరబాబు, ఉబ్బన రాంబాబు,, బొల్లం శంకర్, జంగం నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, గుగులోత్ ప్రసాద్. ధారావత్ మోహన్ నాయక్ , బైర్ల కాంతారావు, వేము దినకర్ , తక్కెళ్లపాటు దుర్గాప్రసాద్ , మైనారిటీ నాయకులు ఎస్.కె ఉస్మాన్, షేక్ బాజీ భాయ్, విజయరావు,టిడిపి మండల అధ్యక్షులు పోట్రు శ్రీనివాసరావు , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, రాయల రాము, తదితరులు పాల్గొన్నారు.